www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -332 సోమవారం 9 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



సంజూ శాంసన్ (89)

# ఛాంపియన్ భారత్...

## టీ20 ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర..

## న్యూజిలాండ్ పై అల్టిమేట్ విక్టరీ

- 2007, 2024 తర్వాత మూడోసారి టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత్
- పొట్టి కప్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా టీమిండియా ప్రపంచ రికార్డు
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం
- బ్యాటింగ్‌లో సంజూ శాంసన్ (89), బౌలింగ్‌లో బుమ్రా (4/15) అద్భుత ప్రదర్శన
- అహ్మదాబాద్ వేదికగా 255 పరుగుల భారీ స్కోరు నమోదు చేసిన భారత్



బుమ్రా (4/15

ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు భారత్ ముచ్చటగా మూడో ముద్దు ఇచ్చింది. 2007లో ఎం.ఎస్ ధోని తొలిసారి భారత్‌ను టీ20 ప్రపంచకప్ విజేతగా నిలుపగా.. 2024లో రోహిత్ శర్మ సారథ్యంలో టీమ్ ఇండియా విజేతగా అవతరించింది. సొంతగడ్డపై డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో నిలిచిన భారత్‌ను సూర్యకుమార్ యాదవ్ 2026లో చాంపియన్‌గా నిలబెట్టాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌ను మూడుసార్లు నెగ్గిన ఏకైక జట్టుగా భారత్ రికార్డు సృష్టించింది.

- మార్చి 08ప్రజావినికిడి,

మిగతా 2లో.



30 నెలల్లో పాలమూరు-రంగారెడ్డి

# పూర్తిచేస్తాం

- రాష్ట్ర వ్యాప్తంగా భూ సేకరణకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తాం
- బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లను నిర్లక్ష్యం చేసింది
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి 08ప్రజావినికిడి,**

పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను 30నెలల వ్యవధిలో పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ జలసౌధలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్ట్‌లపై మంత్రులు

మిగతా 2లో.

# మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్..

## నేనే అంబాసిడర్‌గా ఉంటా: సీఎం చంద్రబాబు

- అమరావతిలో కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటన
- డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం



**అమరావతి, మార్చి 08ప్రజావినికిడి,**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల

మిగతా 2లో.

# ఆస్పత్రుల్లో ఏఐ సేవలు

- పైలట్‌గా 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో వినియోగం: మంత్రి సత్యకుమార్



**అమరావతి, మార్చి 08ప్రజావినికిడి,**

: కృత్రిమ మేధ(ఏఐ) వినియోగంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ఎంపి క చేసిన 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 18 మంది ఇన్నోవేటర్లు ఏకకాలంలో 40 పరికరాల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారన్నారు.

మిగతా 2లో.

# ఇరాన్‌లో ఇంధన నిల్వ కేంద్రాలపై దాడులు

- అంతరిక్ష సంస్థ హెడ్‌క్వార్టర్స్, ఇస్ఫహాన్ ఎయిర్‌పోర్ట్ ధ్వంసం
- 'గల్ఫ్'లోని చమురు రిఫైనరీలు, ఎయిర్‌పోర్ట్‌లపై ఇరాన్ దాడులు
- బహ్రెయిన్‌లోని అమెరికా నేవీ బేస్‌పై దాడి
- సౌదీలో ఒక భారతీయుడు సహా ఇద్దరి మృతి
- కువైట్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపై క్షిపణి దాడి
- ఉప్పు నీటిని తాగునీటిగా మార్చే కేంద్రాలపైనా పరస్పరం దాడులు
- ఇరాన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గల్ఫ్ దేశాలు
- తమ రక్షణకు అమెరికా బేస్‌లపై దాడి చేసే హక్కు ఉందన్న ఇరాన్

దుబాయ్/ **మార్చి 08ప్రజావినికిడి,**

పశ్చిమాసియా యుద్ధం ప్రమాదకర మలుపు తిరుగుతోంది. ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని స్థితిలో పరస్పర దాడులు మిలిటరీ, రక్షణ పరిమితులు దాటి విపరీత పరిణామాల వైపు దారితీస్తున్నాయి. పౌర ఆస్తులు, చమురు రిఫైనరీలు, చమురు నిల్వ కేంద్రాలు,

మిగతా 2లో.



# కాలేజీ అమ్మాయిలకు ఉచిత ఈవీ స్కూటీలు

- ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట..
- ఆర్థికంగా శక్తిమంతులను చేస్తున్నాం
- జర్నలిస్టులకు ఫ్యూచర్‌సిటీలో మోడల్ కాలనీ
- ఇళ్ల స్థలాలపై త్వరలోనే తీపి కబురు చెబుతాం
- ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టుల మధ్య తేడా లేకుండా అందరికీ న్యాయం చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



**హైదరాబాద్, మార్చి 08ప్రజావినికిడి,**

కాలేజీ విద్యార్థినులకు త్వరలో ఉచితంగా ఎలక్ట్రిక్ (ఈవీ) స్కూటీలు అందించబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆ వాహనాలకు జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నగరంలో కాలుష్యాన్ని వెదజల్లుతున్న 2500 ఆర్టీసీ డీజిల్ బస్సులను డిసెంబరులోపు జిల్లాలకు తరలించి, వాటి స్థానంలో పూర్తి స్థాయిలో ఈవీ బస్సులను ప్రవేశపెడతామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులను సన్మానించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఏటా మహిళా దినోత్సవం నాడు కేవలం శుభాకాంక్షలు చెప్పడమే కాకుండా.

మిగతా 2లో.

# ఛాంపియన్ భారత్...



టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా మరోసారి విశ్వరూపం చూపించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన తుది పోరులో న్యూజిలాండ్‌ను చిత్తుచేసి విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయంతో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 2007, 2024 తర్వాత ఇది టీమిండియాకు మూడో టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. మూడు సార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలిజట్టుగా టీమిండియా రికార్డు నెలకొల్పింది. దాంతోపాటే, ఆతిథ్య జట్టు వరల్డ్ కప్ నెగ్గడం కూడా ఇదే తొలిసారి. అంతేకాదు, టీ20 ప్రపంచకప్ చరిత్రలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి, టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగా టీమిండియా రికార్డులకెక్కింది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా ఫైనల్లో భారత్ ఏకంగా 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది.

256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత పేస్ దళపతి జస్ప్రీత్ బుమ్రా తన మ్యాజిక్ బౌలింగ్‌తో కివీస్ పతనాన్ని శాసించాడు. కేవలం 15 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్ (52), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (43) మాత్రమే పోరాడారు. వీరిద్దరూ మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. ముఖ్యంగా డారిల్ మిచెల్ (17), ఫిన్ అలెన్ (9), రచిన్ రవీంద్ర (1) వంటి స్టార్ ప్లేయర్లు విఫలమవడంతో కివీస్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో బుమ్రా 4, అక్షర్ పటేల్ 3 వికెట్లు పడగొట్టగా.. హార్దిక్, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ తలో వికెట్ దక్కించుకున్నారు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ కేవలం 7.1 ఓవర్లలోనే 98 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అభిషేక్ శర్మ 21 బంతుల్లోనే 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 52 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అతడు కేవలం 18 బంతుల్లోనే 50 పరుగులు చేశాడు. ఈ మెగా టోర్నీలో ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ.

ఆ తర్వాత ఇషాన్ కిషన్ (54)తో కలిసి సంజూ శాంసన్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా శాంసన్ కివీస్ బౌలర్లను ఊచకోత కోశాడు. 46 బంతుల్లో 5 ఫోర్లు, ఏకంగా 8 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. చివర్లో శివమ్ దూబే (26 నాటౌట్) ధాటిగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ డకౌట్ అయినా.. టీమిండియా సమిష్టి ప్రదర్శనతో మూడోసారి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

# మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్..

**మొదటిపేజీ తరువాయి**

అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు.

"మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు.

ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని



చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు.

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది, మహిళల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆరే అని గుర్తుచేశారు.

తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించానని, ఆ నిర్ణయం వల్లే నేడు ఐటీ వంటి రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి రావడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది. అలాంటి దుర్మార్గులను కఠినంగా హెచ్చరిస్తున్నా. మీ భద్రతకు చంద్రన్న ఉన్నంతవరకు భయపడాల్సిన అవసరం లేదు," అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రిగా కూడా ఒక మహిళే (అనిత) ఉన్నారని, ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందిస్తారని గుర్తుచేశారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 'ఒక బిడ్డ ముద్దు, ఇద్దరు ఒకే, ముగ్గురు వద్దు' అన్నాను. కానీ ఇప్పుడు 'ఒక బిడ్డ వద్దు, ఇద్దరు ఒకే, ముగ్గురు ముద్దు' అని చెబుతున్నాను. రాష్ట్రంలో జననాల రేటు 1.5కి పడిపోయింది. ఇది ప్రమాదకరం. అందుకే పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు అవసరమైతే మూడు పడకగదుల ఇల్లు, అదనపు రేషన్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తాం" అని నూతన విధానాన్ని ప్రకటించారు.

# ఆస్పత్రుల్లో ఏఐ సేవలు

**మొదటిపేజీ తరువాయి**

దీనివల్ల తక్కువ సమయంలోనే వ్యాధి నిర్ధారణ అవుతుందని, దీంతో రోగులకు చికిత్స అందించేందుకు వైద్యులకు సమయం ఆదా అవుతుందని చెప్పారు. విశాఖపట్నం, అనంతపురం, గుంటూరు, కాకినాడ ప్రభుత్వాస్పత్రుల్లో, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, పార్వతీపురం, తెనాలిలోని జిల్లా ఆస్పత్రి, ఇతర చోట్ల పైలట్ ప్రాజెక్టు విధానంలో వివిధ రకాల పరీక్ష లు చేస్తున్నామని చెప్పారు. రోగులు, వైద్యుల మధ్య జరిగే సంభాషణను రికార్డింగ్ చేయడం, దగ్గు ద్వారా టీబీని గుర్తించడం, గుండెజబ్బులు, రక్తహీనతను గుర్తించడం, సర్వైకల్ క్యాన్సర్ చికిత్సలో ఏఐ కెమెరా వినియోగం, చిన్నపిల్లల్లో న్యూరాలజికల్ డిజార్డర్స్, క్యాటరాక్ట్, గ్లౌకోమా, రక్తహీనత, ఇతర పరీక్షలకు ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగిస్తారని తెలిపారు. ఇటీవల ఆస్పత్రుల్లో పైలట్ విధానంలో ప్రారంభమైన వీటి ఫలితాలపై సీఎం చంద్రబాబుకు నివేదిక అందిస్తామని మంత్రి తెలిపారు.

# 30 నెలల్లో పాలమూరు -రంగారెడ్డి పూర్తిచేస్తాం



**మొదటిపేజీ తరువాయి**

జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండేండ్లలోనే ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్ట్‌లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లకు అవసరమైన భూసేకరణ, పునరావాస పనులకు గాను (జూన్ 2 నాటికి) రూ.5వేల కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కృష్ణా, గోదావరి రెండు బేసిన్లలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అత్యధిక వరి పండిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను 90 శాతం పూర్తి చేశామంటూ గత పాలకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రూ.55 వేల కోట్ల ప్రాజెక్ట్‌లో రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తే అది 90 శాతం పూర్తయినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. వారి హయాంలో నే పాలమూరు అంచనాలను రూ.84 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. రూ.27 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి నీరివ్వలేదని ఆరోపించారు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో ఆఫ్‌టేక్ పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల లిఫ్ట్ ఖర్చులు పెరిగి రాష్ట్రానికి నష్టం జరిగిందన్నారు.

ఇదే తరహాలో కాళేశ్వరం లిఫ్ట్ ఎత్తిపోతల పథకాన్ని తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చడంతో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై రూ.7,161 కోట్లు ఖర్చు చేసినట్టు మంత్రి తెలిపారు. ఇందులో ప్రాజెక్ట్ పనులకు రూ.6,718 కోట్లు, భూసేకరణకు రూ.284.71 కోట్లు, పునరావాసానికి రూ.63.65 కోట్లు, ఇతర ఖర్చులకు రూ.94 కోట్లు వినియోగించినట్టు వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్ట్‌లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2014 జూన్ 2న ఎలా ఉన్నాయో 2024 జూన్ 2న కూడా అలాగే ఉన్నాయని చెప్పారు. ఎంత ఖర్చయినా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లను వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించామని చెప్పారు. కల్వకుర్తికి రూ.909 కోట్లు, నెట్టెంపాడుకురూ.252 కోట్లు, భీమాకు రూ.200 కోట్లు, కోయిలసాగర్‌కు రూ.185 కోట్లు కేటాయింపులు జరిగాయని వివరించారు.

# ఇరాన్‌లో ఇంధన నిల్వ కేంద్రాలపై దాడులు

**మొదటిపేజీ తరువాయి**

విమానాశ్రయాలు వంటి కీలక మౌలిక సదుపాయాల విధ్వంసం వైపు అడుగులు పడుతున్నాయి. ఇరాన్‌లోని విమానాశ్రయాలు, పారిశ్రామిక ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్, అమెరికా.. తాజాగా పెట్రోలియం నిల్వ కేంద్రాలను, తాగునీటి కోసం ఉద్దేశించిన డీసాలినేషన్ ప్లాంట్లనూ లక్ష్యంగా చేసుకున్నాయి. ఇరాన్ అంతరిక్ష సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేశాయి. ఈ దాడుల్లో ఆస్పత్రులు, స్కూళ్లు కూడా దెబ్బతింటున్నాయి. మరోవైపు అరబ్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలతోపాటు చమురు రిఫైనరీలు, పౌర విమానాశ్రయాలు, హోటళ్లు, జనావాసాలపైనా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు పడుతున్నాయి. తాజాగా డీసాలినేషన్ ప్లాంట్లపైనా ఇరాన్ డ్రోన్లు ప్రయోగిస్తోంది.

ఇరాన్ రాజధాని టెహ్రాన్ శివార్లలో, అల్బోర్జ్ ప్రావిన్స్‌లో ఉన్న నాలుగు భారీ ఇంధన నిల్వ కేంద్రాలు, ఒక డిస్ట్రిబ్యూషన్ కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ ఆదివారం దాడి చేశాయి. దీనితో పెట్రోలియం ఉత్పత్తులన్నీ అంటుకుని, భారీగా పేలుళ్లు, మంటలు చెలరేగాయి. సమీప ప్రాంతాలన్నీ నల్లటి విషవాయువులతో నిండిపోయాయి. ఈ ఘటనలో ఆరుగురు మరణించారని, 21 మంది గాయపడ్డారని ఇరాన్ వార్తా సంస్థ టాస్నిమ్ వెల్లడించింది. కాగా "యుద్ధంలో ఇదొక ప్రమాదకరమైన పరిణామం. ఇంధన కేంద్రాలపై దాడితో ప్రమాదకర, విషపూర్తి రసాయనాలు వెలువడుతున్నాయి. సాధారణ ప్రజలు వాటిని పీల్చుకోవాల్సి వస్తోంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది తీవ్రమైన యుద్ధనేరం కిందకే వస్తుంది" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి పేర్కొన్నారు. ఇరాన్ మిలటరీ వ్యవస్థలకు ఇంధనాన్ని సరఫరా చేస్తున్నందునే ఆయిల్ డిపోలపై దాడి చేశామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. కాగా, ఇంధన కేంద్రాలపై దాడుల నేపథ్యంలో.. ఇరాన్ ప్రభుత్వం ప్రజలకు అందించే ఇంధన కోటాను వారానికి 30 లీటర్ల నుంచి 20 లీటర్లకు తగ్గించింది.

## ఇరాన్ అంతరిక్ష సంస్థ హెడ్‌క్వార్టర్స్ ధ్వంసం

టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ స్పేస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ అంతరిక్ష సంస్థకు చెందిన పరిశోధన, కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఈ కార్యాలయంలోనే ఉన్నాయని.. ఇజ్రాయెల్‌పై నిఘా కోసం ఇరాన్ ప్రయోగించిన ఖయ్యామ్ ఉపగ్రహ నియంత్రణ విభాగం కూడా ఇందులోనే ఉందని పేర్కొంది. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ఎయిర్‌పోర్టులో ఎఫ్-14 యుద్ధ విమానాలను, క్షిపణి రక్షణ వ్యవస్థను ధ్వంసం చేశామని వెల్లడించింది. నార్వేలోని అమెరికా ఎంబసీ వద్ద ఆదివారం పేలుడు సంభవించింది. అయితే ఈ పేలుడుతో పెద్దగా నష్టమేమీ జరగలేదని, ఎవరికీ గాయాలు కాలేదని నార్వే వెల్లడించింది. పేలుడుకు పాల్పడినవారి కోసం గాలిస్తున్నట్టు తెలిపింది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎంబసీలపై ఇరాన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో నార్వేలో పేలుడు చర్చనీయాంశంగా మారింది. ఇరాన్‌కు మద్దతుగా రంగంలోకి దిగిన హెజ్బొల్లా తీవ్రవాద సంస్థను అణచివేసేందుకు ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడులు చేస్తోంది. లెబనాన్‌లోని 20 పట్టణాల్లో క్షిపణులు, యుద్ధ విమానాలతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్‌లో మృతుల సంఖ్య 394కు పెరిగిందని, అందులో 83 మంది పిల్లలు ఉన్నారని లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఇరాన్‌వ్యాప్తంగా 10 వేల పౌర ఆవాసాలు ధ్వంసమయ్యాయని రెడ్ క్రిసెంట్ సొసైటీ తెలిపింది. ఇరాన్ దాడుల్లో 1,929 మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఇజ్రాయెల్ ఆరోగ్య శాఖ ఆదివారం వెల్లడించింది.


# కాలేజీ అమ్మాయిలకు ఉచిత ఈవీ స్కూటీలు

**మొదటిపేజీ తరువాయి**

. వేలాది మంది ఆడబిడ్డలను పిలిచి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నామని తెలిపారు. "200 బిలియన్ డాలర్ల ఎకానమీగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 8 ఏళ్లలో ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడం కోసం పనిచేస్తున్నాం. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసి అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానించాం. కోటి 30 లక్షల జనాభా ఉన్న క్యూర్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా మారుస్తాం. సౌత్ కొరియా, న్యూయార్క్, టోక్యోతో హైదరాబాద్ పోటీపడేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయాణంలో మహిళలే రాష్ట్రానికి వెన్నెముక" అని సీఎం అన్నారు.

దేశంలో రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్, ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులుగా మహిళలకు అన్ని అత్యున్నత పదవులు ఇచ్చింది కాంగ్రె స్సేనని సీఎం రేవంత్ అన్నారు. ఉక్కు మహిళ సోనియాగాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ ఏర్పడిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో కలెక్టర్లు, ఎస్పీలుగా ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళా అధికారులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ముఖ్యమైన శాఖలకు మహిళలు బాధ్యత వహిస్తున్నారని, హైదరాబాద్ లాంటి కీలక జిల్లాకు కలెక్టర్‌గా మహిళ ఉన్నారని తెలిపారు. ఎస్ఐబీలో పనిచేస్తున్న ఒక మహిళా అధికారి చొరవతో 700 మంది మావోయిస్టులు లొంగిపోవడం మహిళల కార్యదీక్షకు నిదర్శనమని కొనియాడారు. మహిళలను తాము కేవలం లబ్ధిదారులుగా చూడటం లేదని, వారిని ఆర్థికంగా శక్తివంతులను చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా.. 1000 బస్సులకు మహిళలను యజమానులను చేసి కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేశామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల యజమానులుగా మారుస్తున్నామని వెల్లడించారు.

'దేశ రాజధాని ఢిల్లీ.. వాయు కాలుష్యం వల్ల ఇబ్బంది పడుతోంది. ముంబై కూడా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతోంది. చెన్నైలో వరదల సమస్య ఉంది. దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌ను తీర్చిదిద్దారు. రెడ్, ఆరెంజ్ క్యాటగిరీ



పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు బయటకు పంపిస్తాం' అని సీఎం రేవంత్ అన్నారు. అంతర్జాతీయ స్థాయికి నగరాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు ఆరెం జ్ క్యాటగిరీలో ఉందని, ఇలాగే వదిలేస్తే.. రెడ్ జోన్‌లోకి వెళుతోందని పేర్కొన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై విపక్షాల తీరును సీఎం తప్పుబట్టారు. అహ్మదాబాద్‌లో సబర్మతి, ఢిల్లీలో యమునా, యూపీలో గంగానది రివర్ ఫ్రంట్లు కట్టినప్పుడు లేని అభ్యంతరం హైదరాబాద్‌లో ఎందుకు? అని ప్రశ్నించారు. అహ్మదాబాద్‌లో 10 వేల కుటుంబాలను తరలించి సరైన సౌకర్యాలు కల్పించలేదని, నదులకు 50 మీటర్ల బఫర్ జోన్ ఏర్పాటు చేస్తూ తరువాత నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 50 మీటర్ల లోపుల కట్టడాలపై నిషేధం ఉందని, అందుకే వాళ్లను పిలిచి మాట్లాడి చెప్పామని అన్నారు. వాళ్లకు 7 ఎకరాల భూమి ఇచ్చి.. అందులో అపార్ట్‌మెంట్ కట్టుకోవడానికి కావాల్సిన డబ్బును డిపాజిట్ చేస్తామన్నామని చెప్పారు. కానీ, దీనికి రాజకీయ రంగు పూసి.. ప్రతి పార్టీ అక్కడికి వెళ్లి సానుభూతి చూపుతున్నాయని విమర్శించారు. సానుభూతికి సమస్య పరిష్కారం కాదన్నారు. నగరాన్ని కాపాడుకోవడానికి అందరి సహకారం కావాలని, దీనిపై ఈ నెల 13న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని చెప్పారు.

తన ప్రయాణంలో అనేక మంది జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులు శ్రేయోభిలాషులుగా ఉన్నారని సీఎం రేవంత్ తెలిపారు. ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టుల మధ్య తేడా లేకుండా అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 'జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై త్వరలోనే మంచి వార్త చెబుతాం. చట్టం వల్ల ఇబ్బంది లేకుండా ఇళ్ల స్థలాలపై నిర్ణయం తీసుకుంటాం. ముఖ్యంగా ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టుల కోసం ఒక అద్భుతమైన కాలనీని డిజైన్ చేస్తాం' అని సీఎం ప్రకటించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు కథనాలపై ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తామన్నారు. జర్నలిస్టుల ముసుగులో కొందరు చేసే పనులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. 'గతంలో ప్రగతి భవన్‌లోకి మహిళా జర్నలిస్టులు ఎంత మంది వచ్చారు? ఇప్పుడు అంతా వస్తున్నారు. ఇది ప్రజా వేదిక' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజరుద్దీన్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఐ అండ్ పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 9 మార్చి 2026

# హరిహర కళాభవన్‌లో యూరో కిడ్స్ చిన్నారుల ప్రతిభా ప్రదర్శన

### ఘనంగా ఓల్డ్ బోయిన్‌పల్లి యూరో కిడ్స్ స్కూల్ అనువల్ డే వేడుకలు..

### తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు..






**ప్రజావినికిడి, (సికింద్రాబాద్):**
సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఓల్డ్ బోయిన్‌పల్లి యూరో కిడ్స్ స్కూల్ వారి అనువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్కూల్ చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.
పాటలు,నృత్యాలుచిన్న నాటికలు వంటి కార్యక్రమాల్లో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు మరియు అతిథులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు హాజరై పిల్లలను ప్రోత్సహించారు. చిన్నారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.
స్కూల్ ఉపాధ్యాయులు మరియు నిర్వాహకులు పిల్లలను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చిన్నారుల మధ్య ఆనందభరిత వాతావరణంలో ముగిశాయి.

# బాల బాలికలు ఆత్మరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి

### మాస్టర్ గణేష్ నాయక్



**ప్రజావినికిడి, (హైదరాబాద్ ):** మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతి విద్యా మందిర్ స్కూల్, రాజన్నబాయిలో ఎన్బికేఏ అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలలో ఆత్మరక్షణపై అవగాహన కల్పించేందుకు ఉచిత కరాటే శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కరాటే ప్రాధాన్యత, ఆత్మరక్షణ నైపుణ్యాలు, పెంపొందించుకోవాలన్నారు. కరాటే సాధన ద్వారా శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం ధైర్యం పెరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. భవిష్యత్తులో మరిన్ని బాలబాలికలు కరాటే నేర్చుకుని ఆత్మరక్షణలో నైపుణ్యం సాధించాలని నిర్వాహకులు మాస్టర్ గణేష్ నాయక్ తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దర్మవరం సర్పంచ్



**ప్రజావినికిడి,(వాజేడు):మార్చి 8,**ధర్మవరం గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు ఆదివారం శంకుస్థాపన జరిగింది. స్థానిక సర్పంచ్ కాక సుమతి, కొబ్బరికాయ కొట్టి ఈ పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం నిధుల నుండి సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు,ఉప సర్పంచ్ బొల్లె సూర్యం,ఆత్మ డైరెక్టర్ గౌరారపు వెన్నెల,గార సత్యనారాయణ, గగ్గూరి అశోక్,బొల్లే నాగేశ్వరరావు,కోప్పుల ప్రవీణ్,అల్లి రఘుబాబు,గార యేసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల అని గర్వపడ్డ రోజే నిజమైన మహిళా దినోత్సవం

### మాజీ జస్టిస్ డాక్టర్ రాధారాణి







**ప్రజావినికిడి, (నాంపల్లి):**
ఆడపిల్ల అని గర్వపడ్డ రోజే నిజమైన మహిళా దినోత్సవం అని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు, మాజీ జస్టిస్ డాక్టర్ రాధారాణి అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారుల, ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో కింగ్ కోఠి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి పాల్గొని ప్రసంగించారు. స్త్రీని ఇంట్లో ఉండే ఒక ఆట వస్తువుగా కాకుండా తనకి ఒక ప్రత్యేకమైన గుర్తింపు బాధ్యత ఇవ్వాలని కోరారు. తల్లిదండ్రులు అమ్మాయి వేసే ప్రతి అడుగులో నీడగా,తోడుగా ఉండి తను చేసే ప్రతి పనిలో తనని ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను దాటే ఒక వజ్రం అవుతుందని కొనియాడారు. అబ్బాయిలకి సమానంగా అమ్మాయిని పెంచాలన్నారు. ఆడపిల్ల పుట్టగానే భయంతో కాకుండా ధైర్యంగా పెంచాలని స్పష్టం చేశారు. ఆడపిల్ల పుట్టింది అని చులకన భావంతో కాకుండా పుట్టింది నాకు ఆడపిల్ల అని గర్వపడాలన్నారు. ఈ బ్యాంకులలో పని చేసే మహిళా ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాలోనే పని చేస్తున్నారని వారికి అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ఈ మొదటి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి పరిష్కారం చూపుతామని సంఘాల నాయకులు వెల్లడించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, వెంకటరామయ్య వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. బ్యాంక్ రంగంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల ఒత్తిడిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గ్రామీణ బ్యాంకులు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. కార్యక్రమంలో ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు క్రాంతి కుమార్,ప్రధాన కార్యదర్శి అశోక్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వేణు రావు,ప్రధాన కార్యదర్శి ఏ.బాపు,సీసీ మెంబర్స్, మీడియా కో కన్వీనర్ బిక్షమయ్య, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి




**ప్రజావినికిడి, (బషీర్‌బాగ్):**మహిళలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని జై మహాభారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అనంత విష్ణు ప్రభు అన్నారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శాలువాలతో సత్కరించి మెమెంటో లను హైదరాబాద్ రవీంద్రభారతిలో జై మహాభారత్ పార్టీ, వైకుంఠశీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జై మహాభారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అనంత విష్ణు ప్రభు మాట్లాడుతూ మహిళలందరూ సుఖ సంతోషాలతో ఉన్నప్పుడే దేశం బాగుపడుతుందని ఉద్ఘాటించారు. మహిళలు ఇంటి నుండి ప్రారంభించి దేశ భవితకు నాంది పలకాలని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రాంతంలోని చిన్న గ్రామం నుండి మొదలుకొని హైదరాబాద్ పట్నం వరకు ప్రతి ఒక్కరు ఉన్నత కార్యక్రమాలలో ప్రజలకు సేవ చేసి వారి దైనందిన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఆడవాళ్లు బాగుంటూనే రాజ్యం బాగుంటుందని వారి అమ్మ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు మహిళలు అన్ని రాజకీయ రంగాలలో ప్రవేశించాలని వారి సత్తాను చాటాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఎక్కడైతే మహిళలను దేవతలుగా పూజింపబడతారో అక్కడ ఆ దేశం బాగుపడుతుందని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ అన్ని రంగాలలో రాణించాలని విష్ణు భగవాన్ ప్రభు ఆకాంక్షించారు.

# బహుళ స్థాయిలలో వివక్షను ఎదుర్కొంటున్న మహిళలు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
కేంద్ర బీజేపీ నిరంకుశ పాలనలో మహిళలు బహుళ స్థాయిలలో వివక్షను ఎదుర్కొంటున్నరని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ ఆందోళన వ్యక్తం చేసారు. 116వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ)అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) బాలికల విభాగం సంయుక్తాధ్వర్యంలో హైదరాబాద్, హిమాయత్ నగర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యాలయం నుండి నారాయణ గూడా చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్య పద్మ ముఖ్యఅతిథిగా హాజరై తొలుత ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రదర్శన అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా రోజురోజుకు మహిళలపై దాడులు, హత్యాచారాలు పెరగడంతోపాటు వారి సామాజిక ఆర్థిక పరిస్థితులు కూడా దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగంపై, లౌకికవాదం, ప్రజాస్వామ్య స్తంభాలపై బిజెపి సంఘ్ పరివార్ నేడు చేస్తున్న దాడి మహిళల హక్కులపై చాలా లోతైన, ప్రమాదకరమైన ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. మహిళల పురోగతికి ప్రత్యామ్నాయ దృక్పథంతో లౌకిక ప్రగతిశీల భారతదేశాన్ని పరిరక్షించడానికి పోరాటాలు తీవ్రతరం చేయాలని పశ్య పద్మ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదా లక్ష్మీ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫైమీద, రాష్ట్ర కోశాధికారి జె.లక్ష్మీ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు పడాల నళిని, ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ రాష్ట్ర కన్వీనర్ కాసోజు నాగ జ్యోతి, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నేతలు సక్రి బాయ్, బండి జంగమ్మ, శ్రావణి, కే.పద్మావతి, అమీనా,మదాసి ఉమా,జీ.భార్గవి అడ్వకేట్ విజేత, అరుణ దేవి తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే.. మహిళలకు హక్కులు..




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) జాతీయ అధ్యక్షులు,మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్ , ఇస్కఫ్ ప్రధాన కార్యాలయంలో ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కడారి ప్రభాకర్ రావు అధ్యక్షతన 'భారత రాజ్యాంగం-మహిళా హక్కులు' అనే అంశంపై సదస్సు జరిగింది. అనంతరం పలువురు పారిశుధ్య కార్మికులతో పాటు సామాజికవేత్తలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అజీజ్ పాషా మాట్లాడుతూ, గతంలో మహిళలు అనేక విషయాల్లో వివక్షకు గురయ్యారని,కానీ ప్రస్తుతం అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మహిళలు మరింతగా ప్రగతి పథంలో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.గోపాల్, రాష్ట్ర కోశాధికారి ఎ.విజయలక్ష్మి, న్యాయవాది కౌసర్ జాఫోన్ , పి.వి.దుర్గాప్రసాద్, కె.శ్రీనివాస్, ఉషారాణి,కమల, సంధ్య,దుర్గాదేవి, ప్రొఫెసర్లు లలితా దాక్షాయని, అరుణాదేవి, కొండల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో హెచ్‌పీవీ టీకా వ్యాక్సినేషన్

### వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ విష్ణువర్ధన్







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మహిళల్లో వేగంగా విస్తరిస్తోన్న గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్) క్యాన్సర్ ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకా మందు వల్ల మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. 14 ఏళ్ల బాలికలకు పంపిణీ చేసేందుకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ టీకా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి,ఆస్పత్రి డాక్టర్ విష్ణువర్ధన్ తదితరుల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో మొదటి హెచ్.పి.వి టీకా డోసును బాలికకు ఇచ్చారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో ప్రస్తుతం క్యాన్సర్ మహమ్మారి పెరిగిపోతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని పారదోలవడానికి ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. వ్యాక్సిన్ వేయించుకునేందుకు బాలిక తన తల్లిదండ్రుల తోసహా ఆరోగ్యకేంద్రానికి ఆధార్ కార్డుతోసహా రావాలనీ నిర్ణీత ఫారంలో వివరాలను నింపిన తర్వాత వాటిని ఆధార్ కార్డుకు లింకైన ఫోన్ నంబరుతో యువిన్ పోర్టల్‌లో నమోదుచేసి ఆయుష్మాన్ భారత్ (అభా)ఐడీని ఇస్తారన్నారు. దీని ఆధారంగా బాలిక ఫోటోను నిర్ధారించుకుని టీకామందు వేస్తారనీ,ఆ వెంటనే వ్యాక్సిన్ వేయించుకున్నట్టుగా బాలికకు యువిన్ పోర్టల్‌లో సర్టిఫికెట్ జారీఅవుతుందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, వైస్ ఛైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, కౌన్సిలర్లు మురళీ మోహన్(అప్పి), దిలీప్,బచ్చలి నరేష్ ముబారక్ అలీ ఖాన్, గంగమనిసత్తయ్య,శ్రీనివాస్, మధవులు,ఖదీర్,సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ దాడి ఆపాలి




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
సామ్రాజ్యవాద దురాక్రమనే లక్ష్యంగా ప్రమాదకరకంగా అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ దేశ అధ్యక్షుడు నేతన్యాహు జియోనిస్ట్ కూటమి వ్యవహరిస్తూ ఇరాన్‌పై దాడి చేయడం అంతర్జాతీయ హక్కుల ఉల్లంఘన అని, తక్షణమే యుద్ధాన్ని ఆపి, శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని వై జంక్షన్ కూడలి వద్ద ప్లకార్డులు చేతబూని నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ, ప్రపంచ శాంతి మానవత్వం కోసం యుద్ధం కాకుండా సంభాషణలు, రాజదౌత్యం మాత్రమే మార్గమని చరిత్ర ఎన్నోసార్లు నిరూపించిందన్నారు. అయినప్పటికీ ప్రపంచంలోని సామ్రాజ్యవాద శక్తులు అమెరికా, ఇజ్రాయిల్ తమ రాజకీయ,ఆర్థిక ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు మధ్యప్రాచ్య దేశాలను యుద్ధ వేదికగా మార్చే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయన్నారు. ప్రస్తుతం ఇరాన్‌పై యుద్ధ వాతావరణం సృష్టించడం కూడా అదే విధమైన ప్రమాదకర ధోరణికి నిదర్శనమన్నారు. నిరసన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ తీర్పారీ వెంకటేశ్వర్లు, కూనుకుంట్ల శంకర్,చేపూరి కొండల్,మెస్రం భాస్కర్, మహమూద్ పాల్గొన్నారు.

## మహిళా సమైక్య డ్వాక్రా బిల్డింగ్ స్లాబ్ పనులు ప్రారంభం..

### పనులను ప్రారంభించిన సర్పంచ్ ఎం. శ్రీను




**ప్రజావినికిడి,(షాద్ నగర్)**సంతోషం వ్యక్తం చేస్తున్న మహిళ సంఘాల సభ్యులు. షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం. దేవుని బండ తండా గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని విఓ(మహిళ సమాఖ్య) బిల్డింగ్ స్లాబ్ పనుల ప్రారంభోత్సవంలో సర్పంచ్ ఎం శ్రీను అన్నారు. ఆదివారం ఉదయం స్లాబ్ పనులను సర్పంచ్ శ్రీను గారు ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి టెంకాయ కొట్టి స్లాబ్ పనులు ప్రారంభించారు. 10 లక్షల రూపాయలతో మంజూరైన మహిళా డ్వాక్రా బిల్డింగ్ స్లాబ్ పనులు ఫరూక్నగర్ మండలంలో మొట్టమొదట నిర్వహించినట్లు సర్పంచ్ వివరించారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలు గ్రామంలో చేపడుతున్నామని వివరించారు. తడి పొడి చెత్తలను వేరు చేయడం పరిశుభ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంశాలను గ్రామస్తులకు వివరించినట్లు తెలిపారు దేవుని బండ తండా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి వార్డు,సభ్యులు గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవుని బండ తండా గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ వార్డు వార్డు సభ్యులు పి జాను మారు బాయి గ్రామ యువ నాయకుడు బాదావత్ శంకర్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ డీసీపీ కార్యాలయంలో డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు విధానంపై పోలీసులకు శిక్షణ కార్యక్రమం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫ్యూచర్ సీటీ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ డీసీపీ కార్యాలయంలో పోలీసు అధికారులకు కేసుల దర్యాప్తుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీసీపీ శిరీష అదేవిదంగా ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో కీలక అంశాలపై చర్చించారు. గొడవలు లేదా దాడులు జరిగినప్పుడు కేసులను ఎలా నమోదు చేయాలి, సాక్ష్యాలను ఎలా సేకరించాలి అనే అంశాలపై నందిగామ ఎస్ఐ యాదయ్య, ఏఎస్ఐ శ్రీనివాస్ వివరించారు. ఐటీ విభాగానికి చెందిన పీసీ బాలరాజు ఒక వినూత్న విధానాన్ని పరిచయం చేశారు. ఇకపై ఘటన జరిగిన చోటు నుండే (ఆన్ ది స్పాట్) డిజిటల్ పద్ధతిలో ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానంపై అధికారులకు అవగాహన కల్పించారు. డిజిటల్ సాక్ష్యాల సేకరణ వల్ల కేసుల విచారణ వేగవంతం అవుతుందని,బాధితులకు త్వరగా న్యాయం జరుగుతుందని అధికారులు తెలిపారు. షాద్‌నగర్ జోన్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలు,ఎస్ఐలు,స్టేషన్ రైటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో

# అంతా నా ఇష్టం

### సికింద్లాపూర్ దేవాలయంలో అధికారుల పంతుల తీరుపై భక్తుల ఆవేదన

### భక్తులపై ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ ఓవరాక్షన్..







**ప్రజావినికిడి,(మేడ్చల్):**
హిందూ ఆలయాలు భక్తుల విశ్వాసానికి ప్రతీకలు. భక్తులు తమ కష్టాలను దేవుడి ముందు ఉంచుకుని శాంతి కోసం ఆలయాలను ఆశ్రయిస్తారు. కానీ కొన్ని చోట్ల దేవాలయాలు భక్తి కంటే అధికారుల, అర్చకుల ఆటబొమ్మలుగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా మెదక్ జిల్లా శివంపేట్ మండల్ పరిధిలోని సికింద్లాపూర్ ఆలయంలో భక్తులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఇదే విషయాన్ని బహిర్గతం చేస్తున్నాయి.



జాతర సందర్భంగా వేలాది మంది భక్తులు సికింద్లాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి తరలివస్తున్నారు. దేవుడి దర్శనం చేసుకుని ప్రసాదం తీసుకుని వెళ్లాలనే ఆత్మీయతతో వచ్చే భక్తులకు ఆలయ నిర్వహణ మాత్రం పూర్తి నిరాశనే మిగులుస్తోంది. భక్తులకు సరైన సౌకర్యాలు లేకపోవడం, ప్రసాదం కూడా ఇవ్వకపోవడం వంటి ఘటనలు అక్కడ సాధారణంగా మారిపోయాయని భక్తులు వాపోతున్నారు.
ప్రత్యేకంగా ఆలయ ప్రధానార్చకులు ధనుంజయ శర్మ వ్యవహార శైలి పై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేవాలయం అంటే వినయం, సేవ భావం ఉండాల్సింది పోయి ఓవరాక్షన్‌తో భక్తులను తిడుతూ, పట్టించుకోకుండా, నేను ఏది చెబితే అదే కరెక్ట్ అంటూ వ్యవహరిస్తున్నారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. దేవుడి సేవ చేసే స్థానంలో ఉన్న వ్యక్తి భక్తులను గౌరవించకపోవడం ఆలయ పరంపరకు మచ్చ తెస్తోందని వారు అంటున్నారు.
ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆలయానికి వచ్చే భక్తులకు చిటికెడు ప్రసాదం కూడా ఇవ్వడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవో శశిధర్ ఉన్నప్పటికీ భక్తుల సమస్యలను అసలు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని ఈవో అందుబాటులో ఉండడం లేదని స్థానికులు చెబుతున్నారు. ప్రధాన అర్చకుల వ్యవహారంపై కమిషనర్ స్పందించి వెంటనే ఇక్కడి నుండి ట్రాన్స్ఫర్ చేయాలని భక్తులు కోరుతున్నారు. కమిషనర్ ఆదేశాలు ఉన్న ప్రతిరోజు భక్తులకు చిటికెడు ప్రసాదం కూడా పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదే సమయంలో జాతర సందర్భంగా ఆలయానికి భారీగా ఆదాయం వస్తున్నట్లు సమాచారం. హారతులు,ప్రత్యేక పూజలు, విరాళాలు, ఇతర సేవల రూపంలో రోజుకు వేలాది రూపాయలు ఆలయ ఖజానాలోకి రావాల్సి ఉండగా, ఆ డబ్బులు నిజంగా దేవాలయ ఖాతాలోనే జమ అవుతున్నాయా.? లేక ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయా అనే ప్రశ్నలు ఇప్పుడు భక్తులలో తలెత్తుతున్నాయి. హారతి డబ్బుల విషయంలో కూడా స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత అనుమానాస్పదంగా మారుస్తోంది. భక్తులు ఇచ్చే డబ్బులు దేవాదాయశాఖ ఖాతాలోకి వెళ్తున్నాయా.? లేక పంతుల్ల చేతుల్లోనే మిగిలిపోతున్నాయా.? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. హిందూ ఆలయాలు భక్తి, నమ్మకానికి నిలయాలు కావాలి గానీ అవినీతి, నిర్లక్ష్యానికి కేంద్రాలుగా మారకూడదని భక్తులు చెబుతున్నారు. సికింద్లాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, కమిషనర్ వెంటనే దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.
భక్తుల సౌకర్యాలు మెరుగుపర్చడం, ప్రతిరోజు ప్రసాదం పంపిణీ చేయడం, ఆలయ ఆదాయం పూర్తిగా ప్రభుత్వ ఖాతాల్లోకి వెళ్లేలా పారదర్శక వ్యవస్థ తీసుకురావడం అత్యవసరమని స్థానికులు అంటున్నారు. లేకపోతే దేవాలయాలపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని వారు హెచ్చరిస్తున్నారు.

## జిల్లావ్యాప్తంగా హెచ్ పి వి వ్యాక్సిన్ నేషన్ ప్రారంభం

### డీఎంహెచ్ ఓ,లలితాదేవి






**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):**
హెచ్పీవీ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలు అందరికీ కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఆదివారం రోజు నుంచి ఇవ్వడం జరుగుతుంది . ఆదివారం రోజు హెచ్పీవీ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలు అందరికీ కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఆదివారం రోజు నుంచి ఇవ్వడం జరుగుతుంది. ఆదివారం రాజేంద్రనగర్ సిఎస్సి లో గౌరవ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి లాంచనంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎమినైజేషన్ డాక్టర్ శివ హయత్ నగర్
అలాగే రాజేంద్రనగర్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ పూర్ణిమ పాల్గొన్నారు. మన జిల్లాలో ఈ హెచ్ పి వ్యాక్సిన్ షాద్ నగర్ సిఎస్సి లో కొండాపూర్ లో ఏరియా హాస్పిటల్ వనస్థలిపురంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మహేశ్వరంలో కమిటీ హెల్త్ సెంటర్ హయత్ నగర్ లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ శంషాబాద్ లో ఉచితంగా ఇవ్వబడును ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ నివారణ గర్భాశ క్యాన్సర్ నివారణ కోసం ప్రతి 14 సంవత్సరాల నిండిన అమ్మాయిలు అందరు కూడా ఈ వాక్సిన్ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. రాజేంద్ర నగర్ సిహెచ్ సి లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, గర్భాశ క్యాన్సర్ నివారణ కోసం ప్రతి 14 సంవత్సరాల నిండిన అమ్మాయిలు అందరు కూడా ఈ వాక్సిన్ తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

## పోలీసు ఉద్యోగం కత్తి మీద సాము లాంటిది

### షాద్ నగర్ కాంగ్రెస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

### షాద్ నగర్ డిసిపి శిరీషను సత్కరించిన ప్రజా ప్రతినిధులు నాయకులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పోలీసు వృత్తి కత్తి మీద సాము లాంటిదని అందులో మహిళలు ఎంతో ధైర్యంగా పోలీసు శాఖలో రాణిస్తుండడం ఎంతో గొప్ప విషయమని షాద్ నగర్ కాంగ్రెస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ కొనియాడారు.
ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) అధికారిని శిరీష రాఘవేందర్ ను జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని సత్కరించారు. శాంతి పద్ధతుల పరిరక్షణలో మహిళా అధికారులు సిబ్బంది కృషి అనిర్వచనీయం అని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి,ముబారక్ అలీఖాన్, మహమ్మద్ ఇబ్రహీం,ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిని ఔషధ వనంగా తీర్చిదిద్దుకుందాం

## ఏపీఎయు కాలనీ పార్కులో స్ఫూర్తిదాయకంగా ఔషధ మొక్కల సదస్సు






మాట్లాడుతున్న ప్రముఖులు

**ప్రజావినికిడి (హైదరాబాద్):** నగరంలోని గడ్డిఅన్నారం అస్మాన్‌గఢ్ పరిధిలోని ఏపీఎ యు కాలనీ పార్కులో ఆదివారం స్వాదిష్ట సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఔషధ మూలికల అవగాహన సదస్సు ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహాసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి రఫియుద్దీన్ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. అంతరించిపోతున్న అరుదైన ఔషధ మొక్కల పరిరక్షణ పర్యావరణ రక్షణ జీవవైవిధ్య సంరక్షణ కేవలం సంస్థల బాధ్యత మాత్రమే కాదని అది సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సదస్సుకు హాజరైన వారంతా ముక్తకంఠంతో చాటారు.

ఈ సందర్భంగా సింహాచలం లక్ష్మణస్వామి చేసిన ప్రసంగాన్ని సభికులు అత్యంత ఆసక్తిగా విన్నారు. నిత్యం మనం చూసే మొక్కల్లో దాగి ఉన్న అపారమైన వైద్య విజ్ఞానాన్ని తెలుసుకుని వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాంక్రీట్ అరణ్యంగా మారిన నగరంలో స్థలాభావం ఉన్నప్పటికీ కనీసం బాల్కనీలలోనైనా కుండీలలో పెంచుకోవడానికి వీలున్న మొక్కల గురించి ప్రతి ఇంటిని ఒక చిన్న ఔషధ వనంగా ఎలా సులభంగా తీర్చిదిద్దుకోవచ్చో లక్ష్మణస్వామి సవివరంగా ఆచరణాత్మకంగా తెలియజేశారు. ప్రతి ఇంట్లో కనీసం పది ఔషధ మొక్కలు పెంచడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. ఉదయం పూట పార్కుల్లో వాకింగ్ చేసేవారికి స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేలా నగరంలోని ప్రతి పార్కులో ఔషధ మొక్కల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు.

సదస్సులో పాల్గొన్న వక్తలంతా సింహాచలం లక్ష్మణస్వామి రఫియుద్దీన్ చేస్తున్న నిస్వార్థ కృషిని కొనియాడారు. నగరంలోని ప్రతి పార్కును ఔషధ మొక్కల నిలయంగా మార్చడానికి వీరు భవిష్యత్తులో ఇలాంటి మేలుకొలుపు కార్యక్రమాలు మరింత విరివిగా చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఔషధ మొక్కలపై ప్రజల్లో అవగాహన కల్పించడం వాటి ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయడం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్న ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహాసంఘం సేవలను పలువురు ప్రత్యేకంగా ప్రశంసించారు. వక్తల సూచనలు అందరి స్పందన చూసిన స్వాదిష్ట సేవా సమితి అధ్యక్షులు ఎం విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ స్ఫూర్తితోనే అతి త్వరలో ఏ పీ ఎ యు కాలనీ పార్కును ఒక సంపూర్ణ ఔషధ మొక్కల పార్కుగా తీర్చిదిద్దబోతున్నట్లు ప్రకటించారు.

సదస్సు అనంతరం పార్కులో ఆయుర్వేద పరంపర మూలిక నర్సరీని ప్రారంభించి ఎంతో ఉత్సాహంగా మొక్కలు నాటారు. ముఖ్యంగా మానవ ఆరోగ్యానికి పర్యావరణానికి మేలు చేసే సరస్వతి ఆకు పొడపత్రి సర్పగంధ అశ్వగంధ త్రిఫలాలైన ఉసిరి కరక మొక్కలతో పాటు మధుమేహాన్ని నియంత్రించే ఇన్సులిన్ ప్లాంట్ ఏకబిల్వం నల్ల పసుపు నల్ల వావిలి వంటి అత్యంత అరుదైన విలువైన మొక్కలను ఈ సందర్భంగా నాటారు. సమాజానికి ఎంతో మేలు చేసే ఈ కార్యక్రమంలో ఉదయం పూట వాకింగ్ చేయడానికి వచ్చిన వాకర్స్ విశేష సంఖ్యలో భాగస్వాములయ్యారు. ఆయుర్వేద వైద్యులు విజయలక్ష్మి స్వాదిష్ట సేవా సమితి అధ్యక్షులు ఎం విజయ్ భాస్కర్ రెడ్డి కార్యదర్శి పి శ్రీధర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ఆర్ రమేష్ రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఔషధ మొక్కల వివరాలకు మరియు ఇలాంటి శిబిరాల కోసం ఔషధ మొక్కల అవగాహన సదస్సుల కోసం 9908289830 నెంబర్ కు సంప్రదించగలరు.

# ఆయుర్వేదం, ప్రకృతి ప్రసాదించిన మూలికల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

## కొత్తపేటలో ఘనంగా శ్రీదేవి హెర్బల్ స్టోర్ ప్రారంభోత్సవం






**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మార్చి 8,ఆయుర్వేదం మరియు ప్రకృతి ప్రసాదించిన మూలికల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం అదేవిదంగా సౌందర్యాన్ని అందించే లక్ష్యంతో "శ్రీదేవి హెర్బల్ & కో" కొత్తపేటలో ఆదివారం తమ స్టోర్ ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా ప్రారంభించి వినూత్న ఉత్పత్తులను మార్కెట్లోకి అందుబాటులోకి తెచ్చింది. కెమికల్ రహిత ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని, శిశువుల నుండి పెద్దల వరకు అందరికీ ఉపయోగపడే 100కు పైగా ఉత్పత్తులను ఈ సంస్థ అందిస్తోంది. ఈ సందర్భంగా నిర్వాహకురాలు వేముల శ్రీదేవి మాట్లాడుతూ, తమ స్టోర్ లో స్కిన్ కేర్, హెయిర్ కేర్, హెల్త్ కేర్, బేబీ కేర్ కు సంబంధించి పలు ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇక్కడ లభించే అన్ని ఉత్పత్తులు ఆయుష్, జీఎంపీ, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ అలాగే ఎంఎస్ఎంఈ ద్వారా ధృవీకరించబడ్డాయని ఆమె తెలిపారు. సంస్థ నిర్వాహకురాలు వేముల శ్రీదేవి ఆయుర్వేదం మరియు నేచురోపతిలో డిప్లొమా కలిగి ఉన్నారు. వారి విశేష సేవలకు గాను గవర్నర్ నుండి "నేషనల్ అవార్డ్" మరియు పలు ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా 3000 రూపాయల కొనుగోలుపై ఒక సిల్వర్ కాయిన్ ఉచితంగా ఇస్తున్నామని ఆమె తెలిపారు. కొత్తపేట, పరిసర ప్రాంతాల ప్రజలు ఒకసారి తమ స్టోర్ను సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకరాలు శ్రీదేవి కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శైలజ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సిబ్బంది, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల శ్రమను గుర్తించడమే సరైన గౌరవం

### ప్రొఫెసర్ కోదండరాం



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** సమాజంలో మహిళల శ్రమను గుర్తించడమే వారికి ఇచ్చే సరైన గౌరవమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం అడిక్మెట్ డివిజన్ రాంనగర్ గుండు వద్ద మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ, సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించినప్పుడే ఆ సమాజ అభివృద్ధి సమగ్రంగా జరుగుతుందని అన్నారు. ఇంటా బయట మహిళలు వివక్షతకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు ప్రతి ఒక్కరి పైన ఉందని పేర్కొన్నారు. మహిళలు ఇంట్లో చేసే ప్రతి పని నుంచి బయట కార్యాలయాలలో చేసే పని వరకు గుర్తింపునిస్తూ సరైన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య, జన సమితి నాయకులు పుష్పలీల, రాణి జైపాల్ రెడ్డి, జస్వంత్, రామచందర్, రవీందర్ యాదవ్, హనుమంతు గౌడ్, లక్ష్మణ్, స్థానిక అపార్ట్మెంట్ వాసులు అపర్ణ, అరుణ, పద్మ, శోభ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ ఇమామ్ సహకారంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మహిళా కార్మికుల సమక్షంలో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# వ్యాపారం ఎలా ఉందమ్మా..?

## జీవన్ ధార జనరిక్ మెడికల్ షాపు యాజమాన్యంతో ఎమ్మెల్యే ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** వ్యాపారం ఎలా కొనసాగుతుంది..? అంతా క్షేమమేనా..? అంటూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణలో ఉన్న జనరిక్ మెడికల్ షాపు నిర్వాహకులను ప్రశ్నించారు. ఆదివారం ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఒక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందె మోహన్ మాజీ జెడ్పిటిసి పి వెంకట రాంరెడ్డి తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. ఇటీవలే జనరిక్ ఔషధాల సముదాయాన్ని ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. జనరిక్ ఔషధాల నిర్వాహకురాలు జ్ఞాన ప్రసూన, పొగాకు శైలజలను ఎమ్మెల్యే వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పేషెంట్లు జనరిక్ మందులను తీసుకుంటున్నారా అని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా చీరల పంపిణీ..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రాం నగర్ లో మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన చీరల పంపిణీ..ఈ కార్యక్రమంలో పిట్టకడుపు రాణి, ఎస్ఐ వరలక్ష్మి, పుష్ప నీల పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి

### - ప్రొఫెసర్ కోదండరాం






**ప్రజావినికిడి,(హైదరాబాద్):** సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందున్నప్పుడే ఆ సమాజం అగ్ర భాగాన నిలుస్తుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. తెలంగాణ మహిళా జన సమితి ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మహిళలు మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వివిధ సందర్భాలలో మహిళలు వివక్షతకు, అణిచివేతకు గురి అవుతున్నారని వాటి నుండి బయటపడినప్పుడే సమగ్ర సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ లక్ష్మీ మాట్లాడుతూ, బాలికల విద్యా వ్యాప్తి కోసం శ్రమించాల్సిన అవసరం ఉందని విద్య ద్వారానే మహిళల హక్కులు సాధ్యమవుతాయని అన్నారు. ప్రముఖ న్యాయవాది విజయలక్ష్మి మాట్లాడుతూ, భ్రూణ హత్యలను రూపుమాపాలని, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ సాజి తాఖాన్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలంటే ఆ కుటుంబం అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు . తెలంగాణ మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం గీతాంజలి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ పుష్పనీల మాట్లాడుతూ, మహిళలు రాజకీయాలలో మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో మహిళా బిల్లు ఆమోదం పొందినందున మహిళలకు మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ మహిళా దినోత్సవ వేడుకలలో న్యాయవాది రేఖ గుప్తా మహిళా జన సమితి నాయకురాలు మెదక్ సక్కుబాయి, లావణ్య, రేఖ, వరలక్ష్మి, రాణి, వేంరెడ్డి లక్ష్మి, జ్యోతి, శాంతి బాయ్, తదితరులు పాల్గొన్నారు

# మహిళా భవనం ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శారదనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నందు నూతనంగా నిర్మించిన మహిళా భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం మరియు అట్టి ఆవరణలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పలువురు మహిళమణులు తదితరులు పాల్గొన్నారు.

# "కమ్మ"నైన "అమ్మ"ల చేతి సాయం ..

## కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు..

## ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే పారిశుధ్య మధ్యాహ్న భోజన మహిళా కార్మికులకు చీరలు బహుకరణ

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో షాద్ నగర్ శివమారుతి అయ్యప్ప దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే పారిశుధ్య అలాగే మధ్యాహ్న భోజనం మహిళా కార్మికులను వారి శ్రమను గుర్తించి 66 మంది మహిళా కార్మికులకు చీరలను అందజేసి గౌరవించటం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, సమాజానికి తమకు చేతనైన సేవ చేయాలనే సంకల్పంతో గత ఐదు సంవత్సరాల క్రితం ఈ కమ్మ మహిళా సేవా సమితి ని ఏర్పాటు చేసుకొని మొదటిగా జడ్చర్లలోని మానసిక వికలాంగులకు ఆర్థిక సహకారం అందించడం తో మొదలుపెట్టి, పేద విద్యార్థుల చదువులకు సహకారం, గిరిజన వైద్య విద్యార్థి కి ఆర్థిక సహకారం, ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితిలో ఉన్న ఒక ప్రవేట్ అధ్యాపకునికి పెద్ద మొత్తంలో ఆర్థిక సహకారం, అలానే మహిళా దినోత్సవం సందర్భంగా ఇప్పటికి షాద్ నగర్లో మున్సిపల్ మహిళా కార్మికులకు, ఆశా కార్మికులకు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే పారిశుధ్య మరియు మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలను




ఇచ్చి వారు సమాజానికి చేస్తున్న శ్రమను గుర్తించి గౌరవించు కునట్లు తెలిపారు. ఇలా శ్రామిక మహిళలను గౌరవించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఇది ఒక కుల సంఘంగా కనిపించినా మా మహిళలు అందరూ తలా కొంచెం డబ్బులు జమ చేసుకొని ఇలా సమాజానికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

మా ఈ కృషిని గుర్తించిన శేరిలింగంపల్లి శాసన సభ్యులు, కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆరేకపూడి గాంధీ మా సంఘానికి ఆర్థికంగా సహకరించి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నందుకు వారికి, మమ్మల్ని వెన్ను తట్టి సహాయ సహకారాలు అందిస్తున్న స్తానిక కమ్మ సేవా సమితి నాయకులకు, అలానే ఈ కార్యక్రమానికి విజయవంతం కావడానికి సహకరించిన ఫరూక్ నగర్ మండల విద్యా శాఖ అధికారి మనోహర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. ముఖ్యంగా తమ దృష్టికి వచ్చే పేద విద్యార్థుల చదువుకు తమ వంతు సహాయం అందిస్తామని , ఎవరైనా అలాంటి ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

### సామాజిక సేవలో స్ఫూర్తి

సామాజిక సేవలో ఖమ్మం మహిళా సోదరీమణులు ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు.

హలో షాద్ నగర్, స్నేహా వాట్సప్ గ్రూపుల ద్వారా నిరుపేదలకు అభాగ్యులకు సహాయం చేసేందుకు



అడగగానే జర్నలిస్ట్ కేపీ సమాచారంతో పినపాక ప్రభాకర్ సహకారంతో సుమారు 2 లక్షల పైన వీరు ఆర్థిక సహకారం అందించినట్టు పేర్కొన్నారు. బాలానగర్ గిరిజన వైద్య విద్యార్థికి 25000 రూపాయలు నిరుపేద విద్యార్థికి అందజేయడం జరిగింది. అదేవిధంగా శివ కుమార్ కు 1.75 లక్షలు ఆర్థిక సహకారం అందించిన కమ్మ మహిళా సేవా సమితి. ఇలాంటి ఇంకా కార్యక్రమాలు మరెన్నో భవిష్యత్తులో చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహిళా సేవా సమితి సభ్యాలు పాతూరి ఇంద్రాదేవి, పాతూరి హైమావతి, పినపాక మంగా దేవి, నువ్వుల రమాదేవి, వట్టికూటి విజయ లక్ష్మీ, వట్టికొండ ఉమ, పెద్ది అంజనీ భవాని, మక్కపాటి లక్ష్మీ, రాణి, సి.ఆర్.పి నాగమణి " కమ్మ సేవా సమితి నాయకులు పాతూరి వెంకటరావు, పినపాక ప్రభాకర్, వట్టికొండ ఎర్రయ్య , మక్కపాటి మల్లేశ్వర రావు, వట్టికూటి రామసుబ్బారావు, పాతూరి రఘుపతి, ఆలూరి శ్రీను, కల్లూరి హరి కృష్ణ, మాజీ కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్, దేవాలయం మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి యోజన.. ఉచితంగా శిక్షణ..

**1,13,14 వార్డుల్లో మహిళలకు కుట్టు, బ్యూటీషియన్, మగ్గం కోర్సుల్లో ఉచిత శిక్షణ..**

**శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఎన్నికల్లో మహిళలకు అందేమోహన్ ఇచ్చిన హామీ నెరవేర్చుకున్న వైనం**

**రూ.1లక్ష, తదితర సామాగ్రి స్వయంగా అందజేత**

**మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**శిక్షకురాలిగా అలియాసుల్తానా**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మహిళలు ఉపాధి దిశగా ముందడుగు వేసి తమ కాళ్ళ మీద తాము బతికేలా చేసేందుకు ఉచిత శిక్షణ కార్యక్రమాలను మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ఏర్పాటు చేశారు. ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు అలియా సుల్తానా ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. పట్టణంలోని 1, 13, 14 వార్డుల్లో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ గత ఎన్నికల సందర్భంగా ఆయా వార్డులో మహిళలకు ఉచితంగా ఉపాధి శిక్షణ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొంది వైస్ చైర్మన్ అయ్యాక మహిళలకు యువతులకు ఆయన ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారు. దీనికోసం ఒక లక్ష నగదు తదితర సామాగ్రిని ఆయన శిక్షణ శిబిరానికి అందజేశారు. మొత్తం 90 రోజులు శిక్షణ శిబిరం కొనసాగుతుందని అందేమోహన్ ప్రకటించారు.

ఇక ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కౌన్సిలర్ మురళీమోహన్ అప్పి, ముబారక్ అలీ ఖాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మహిళల భవిష్యత్తుకు మంచి పునాది..
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు తమ కాళ్ళ మీద తను నిలబడే అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్ ను అభినందించారు. అదేవిధంగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అందించడంలో ముందుంటున్న నిర్వాహకురాలు అలియా సుల్తానాను కూడా ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### మహిళల ఉపాధి బాధ్యత..
**మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్**

మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేస్తే ఆ కుటుంబం తప్పకుండా బాగుపడుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్ అన్నారు. ఆర్థికంగా శిక్షణలు తీసుకోవడానికి శక్తి లేని మహిళలకు అలాంటి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. భవిష్యత్తులను ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతానని ఆయన వివరించారు.

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ అందేమోహన్ నేత్రుత్వంలో మహిళలకు పెద్ద ఎత్తున జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనసత్కారం చేశారు. ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం సమక్షంలో మహిళలను అందరిని ప్రత్యేకంగా వారు సన్మానించారు.

# అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఫరూక్ నగర్ ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు..**

**మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్, ఎండి ఫర్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు విందు..**

**పెద్ద ఎత్తున హాజరైన ముస్లిం మత పెద్దలు నాయకులు ప్రజలు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలనీ షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. షాద్ నగర్ పట్టణంలో స్థానిక మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, ఎండి ఫర్దీన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఫరూక్ నగర్ ఈద్గా వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఆయనతోపాటు స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఎండి ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సర్వర్ పాష, అసద్ ముక్తార్ అలీ, ఆసియాన యూసుఫ్ బామస్,
కౌన్సిలర్ పెంటయ్య, మురళి మోహన్ అప్పి, సాదిక్, వీర్లపల్లి అన్వర్, మహబూబ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాసాల దీక్ష విరమణ సందర్భంగా మైనార్టీ నేతలకు ఎమ్మెల్యే శంకర్ వారికి ఖర్జూరం పండ్లను స్వయంగా తినిపించారు. ఒకరికొకరు పండ్లను తినిపించుకొని ఉపవాసాన్ని విరమించారు. అనంతరం ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందు అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ, అల్లా దయతో సమాజంలో అందరూ బాగుండాలని శాంతి దయ కరుణ సామరస్యం రంజాన్ సందర్భంగా అందరిలో వెల్లివిరియాలని తెలిపారు. రంజాన్ మాసంలో
ధర్మ పరిరక్షణ కోసం ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు చేపడతారని తెలిపారు. పదిమంది బాగుపూరే ముస్లిం సమాజంలో ఐక్యతగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జమ్రుద్ ఖాన్, ఫర్దీం, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వశీ, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, కౌన్సిలర్లు పెంటయ్య, మురళీ మోహన్(అప్పి), బచ్చలి నరేష్, చందు, అన్వర్, సర్వర్ పాషా, మహబూబ్, సాధిక్, గంగమోని సత్తయ్య, బీరప్ప గోవర్ధన్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** ఆదివారం రోజు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ నందు హెచ్ పి వి వ్యాక్సిన్( హ్యూమన్ పాఫీలోమా వైరస్ టీకా) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మరి విస్తరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఏటా కొత్తగా 55 నుంచి 60 వేల వరకు క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి అన్నారు. క్యాన్సర్ నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు హెచ్.పీ.వీ వ్యాక్సిన్( హ్యూమన్ పాఫీలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే క్యాన్సర్ ముప్పును చాలా వరకు తగ్గించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, మహేశ్వరం, వనస్థలిపురం సూపరిడెంట్లు నాగేందర్, కృష్ణ, వనస్థలిపురం ఆర్.ఏం.ఓ. జయమాల, పలువురు డాక్టర్లు గఫర్, అనిత, కిరణ్, గీత, అర్చన, సుస్మిత, స్వర్ణలత, తిరుమల రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, అనురాధ, మాధవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..







**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అగ్రభాగాన ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇక్కడి ప్రజాభవన్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలకే పెద్దపీట వేస్తున్నామని దీనిలో భాగంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే ప్రక్రియలో భాగంగా సున్నా శాతం వడ్డీతో ఇంతవరకు 23వేల కోట్ల రూపాయిలను అందించడం జరిగిందన్నారు. అంతేగాక రానున్న కాలంలో దాదాపు 24- 25 వేల కోట్ల రూపాయిలను అందించి వారిని ఆర్ధికంగా మరింత బలోపేతం చేసేందుకు సంకల్పించినట్లు తెలిపారు. సోలార్ ప్యానల్స్ ,పెట్రోల్ బంక్‌ల ఏర్పాటు, ప్రైవేటు బస్సులకు యజమానులుగా చేసే పథకాలతో పాటు ప్రత్యేకంగా తాను చూసే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్ల పట్టాలు మహిళల పేరిటే ఇస్తున్నామని తెలిపారు.

మహిళాదినోత్సవం నాడు ఈ ఏడాది మహిళా జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ ప్రత్యేక అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. రాష్ట్ర గౌరవాన్ని పెంచేలా మహిళలకు, మహిళా జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో కూడా వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.రానున్న కాలంలో ప్రజలు ప్రభుత్వాన్ని సమన్వయం చేసేలా మీ నుంచి ఉత్తమ పాత్రికేయ సేవలు కావాలని మంత్రి పొంగులేటి అభిలషించారు.







# నేటి నుంచి రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చ -విప్ జారీ చేసిన అధికార, ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ మార్చి 08ప్రజావినికిడి,**
నేటి నుంచి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్న పార్లమెం ట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు హాట్ హాట్ గా కొనసాగనున్నాయి. ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్న ఈ సమావేశాలు పండుగలు, సెల వుల కారణంగా కేవలం 17 రోజులు మాత్రమే నిర్వహించే అవకాశం ఉంది. ఎజెండాలోని మొదటి అంశంగా లోకసభ స్పీకర్‌పై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం సహా కీలక అంశాలపై చర్చలు జరగనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎంపీలందరూ సభా కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశిస్తూ బీజేపీ మూడు లైన్ల విప్ జారీ చేసింది. అలాగే ప్రతిపక్ష కాంగ్రెస్ సైతం 11వ తేదీ వరకు సభకు హాజరు కావాలని ఎంపీలకు ఇప్పటికే విప్ జారీ చేసింది. ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా విప్ జారీ చేశాయి. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం, పశ్చిమాసియా దేశాల్లో దాడులు, ఇతర అంశాలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు కాంగ్రెస్‌తో పాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. అయితేడ వెస్ట్ బెంగాల్‌లో అంతర్జాతీయ సంతల్ కాన్‌క్లేవ్ విషయంలో రాష్ట్రపతి ముర్ముకు జరిగిన అవమానం, ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతల అర్ధనగ ప్రదర్శన, ఇతర అంశాలపై విపక్షాలు టార్గెట్‌గా ఎన్డీఏ కూటమి వ్యూహాలు అమలు చేయనుంది.

### ఓం బిర్లాకు క్యాబినెట్ మంత్రుల స్థానాన్ని కేటాయించే ఛాన్స్

స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చకు స్పీకర్ అధ్యక్షత వహించే అవకాశం ఉండదు. డిప్యూటీ స్పీకర్ లేదా ప్రిసైడింగ్ ఆఫీసర్ కమిటీలోని సీనియర్ మోస్ట్ ఎంపీ సభను నడిపిస్తారు. అయితే ప్రస్తుతం కమిటీలో సీనియర్ మోస్ట్‌గా ఉన్న ఎంపీ జగదాంబికా పాల్ చర్చకు అధ్యక్షత వహించవచ్చని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. అయితే లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్ బిర్లా సభకు హాజరు కావచ్చు. ఇందుకోసం ఆయనకు కేబినెట్ మంత్రుల్లోని ఒక సీటును నిర్ధేశిస్తారని తెలిపారు.

**గతంలో మూడుసార్లు లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం**

భారత పార్లమెంట్ చరిత్రలో మూడుసార్లు లోక్‌సభ స్పీకర్‌పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని పెట్టినట్టు రికార్డులు చెబుతున్నాయి. 1954లో ఆనాటి తొలి



స్పీకర్ బీవీ మావలంకర్‌పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టాయి. అనంతరం 1966లో హుకుం సింగ్, చివరగా 1987 ఏప్రిల్ 17లో అప్పటి స్పీకర్ బలరాం జాఖర్ పై తీర్మానాలు ప్రవేశపెట్టారు. కానీ ఈ మూడు సందర్భాల్లో స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గలేదు. దీంతో వారు స్పీకర్లుగా కొనసాగారు. అయితే, స్పీకర్ ఓం బిర్లా విషయంలోనూ ఇదే కొనసాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకుంటే ప్రస్తుతం లోక్‌సభలో 543 స్థానాలకు గానూ ఎన్డీఏ కూటమికి 335, ఇండియా బ్లాక్ 230 ఎంపిల సంఖ్యాబలంతో ఉన్నాయి. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సీ) ప్రకారం స్పీకర్‌ను తొలగించేందుకు కావాల్సిన సంఖ్యాబలం ఇండియా బ్లాక్ వద్ద లేదనే చెప్పాలి. తాజాగా 2024లో ఆనాటి రాజ్యసభ చైర్మెన్ (ఉపరాష్ట్రపతి) జగదీప్ దన్‌ఖర్‌పై ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టింది. 2024 డిసెంబర్ 10న దన్‌ఖర్ తొలగింపు నోటీసుపై కనీసం 60 మంది ప్రతిపక్ష సభ్యులు సంతకం చేశారు. అయితే, డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ ఈ తీర్మానాన్ని తోసిపుచ్చారు. ఇది చాలా లోపభూయిష్టమైన చర్య అని, ఉప రాష్ట్రపతి ప్రతిష్టను దెబ్బతీసేందుకు రూపొందించిన అనుచిత చర్యగా అన్నారు.

**చర్చలో మా వాదన వినిపిస్తాంండ : ప్రతిపక్షాలు**

స్పీకర్‌పై ప్రవేశపెట్టే తీర్మానం వీగిపోయినా, ఈ తీర్మానంపై జరిగే చర్చలో తమ వాదనలు స్పష్టంగా వినిపించాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. ఈ మేరకు ఆదివారం రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశం జరిగింది. అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చలో తమ అభిప్రాయాలను చెప్పాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులపై పార్లమెంట్‌లో పూర్తిస్థాయి స్వల్పకాలిక చర్చ నిర్వహించేందుకు పట్టుబట్టాలని నిర్ణయించారు. కేంద్రం కేవలం ప్రకటన చేస్తే సరిపోదని, దీనిపై లోతైన చర్చ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతానికి పశ్చిమాసియాలోని పలు దేశాల్లో సుమారు ఒక కోటి మంది భారతీయులు పని చేస్తున్నారని, వారి భద్రత, జీవనోపాధిపై ఈ సంక్షోభం ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్రో ప్రియేషన్స్ బిల్, ఫైనాన్స్ బిల్ వంటి ముఖ్యమైన శాసన బిల్లులు చర్చించాలని డిమాండ్ చేస్తోంది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితి, ఇండియా-అమెరికా వాణిజ్య ఒప్పందం, రష్యా నుంచి భారత్ కొనుగోలు చేస్తున్న చమురు విషయంలో అమెరికా ఒత్తిడి వంటి కీలకాంశాలు చర్చించేందుకు పట్టుబట్టనున్నట్టు సమాచారం.

# నాగర్‌కర్నూల్‌లో ఒకే రోజు 10 వేల కోళ్ల మృతి



**నాగర్‌కర్నూల్, మార్చి 08ప్రజావినికిడి,** నాగర్‌కర్నూల్ జిల్లాలోని పౌల్ట్రీ రైతులను అంతుచిక్కని వైరస్ మళ్లీ వణికిస్తోంది. ఒకేరోజు 10 వేల కోళ్లు మరణించడం కలకలం రేపుతోందా?. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం చిన్నపురావుపల్లిలో 5 వేల కోళ్లు చనిపోగా, నాగర్‌కర్నూల్ మండలంలోని రాంరెడ్డిపల్లి తండాలో 1500, మిగతా ప్రాంతాల్లో సుమారు 4 వేల వరకు కోళ్లు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ పరిణామంతో చిన్న రైతులు లబోదిబోమంటున్నారు. కోళ్లకు సోకిన వైర్‌సపై పూర్తి స్థాయిలో పరిశోధన జరిపేందుకు సోమవారం నాడు ఫోరెన్సిక్ నిపుణులు నాగర్‌కర్నూల్‌కు రానున్నారు

# సింగరేణిలో రేవంత్ సర్కార్ లూటీ గుట్టు రట్టు!

## ఎస్సార్పీ ఓసీ-2 టెండరుతో బాగోతం బయటకు: హరీశ్

**హైదరాబాద్, మార్చి 08ప్రజావినికిడి,**
సింగరేణి టెండర్లలో దోపిడీకి 'సైట్ విజిట్ సర్టిఫికెట్' ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన లూటీ ప్రయత్నం గుట్టు రట్టయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓ ఫైనాన్షియల్ బిడ్‌ను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడుసార్లు ఎందుకు వాయిదా వేశారని తాము నిలదీయడంతో.. శ్రీరాంపూర్ ఓసీ-2 టెండర్ ఫైనాన్షియల్ బిడ్ల అసలు బాగోతం బయటపడిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ డిమాండ్‌కు తలొగ్గి ఎట్టకేలకు సిండికేట్ ప్రమేయం లేకుండా పారదర్శకంగా బిడ్లు తెరిచేసరికి.. ఈ టెండర్ ఏకంగా మైనస్ 12 శాతానికి పూర్తయిందన్నారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదేనని, సీఎం బావమరిది సృజన్‌రెడ్డి సిండికేట్‌ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగివస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని అన్నారు. ఆన్‌లైన్ టెండర్ల పారదర్శకతను దెబ్బతీయడానికి సీఎం బావమరిది సృజన్‌రెడ్డి నేతృత్వంలో కావాలని 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన తెచ్చారని, దీంతో టెండర్ వేయకముందే ఎవరెవరు టెండర్ వేస్తున్నారో ముందుగానే తెలుసుకున్నారన్నారు.



# సాంకేతికతను అభివృద్ధి కోసం తప్ప వినాశనం కోసం వినియోగించొద్దు: ఈటల

**హైదరాబాద్ మార్చి 08ప్రజావినికిడి,**
సాంకేతికతను అభివృద్ధి కోసం తప్ప వినాశనానికి వినియోగించవద్దని, కానీ ఇప్పుడు వినాశనానికి వాడుతున్న తీరు ఆందోళనకరమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఐఐటీయన్లు చేసే పరిశోధనలు, ఆవిష్కరణలు ప్రజల ఆకలి తీర్చేలా ఉండాలి తప్ప వినాశనానికి కారణం కాకూడదని అభిప్రాయపడ్డారు. భారత శాస్త్ర సాంకేతికత నైపుణ్యానికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఆ నైపుణ్యాన్ని మన దేశాభివృద్ధికి వినియోగించాలని కోరారు. దేశవ్యాప్తంగా పలు ఐఐటీల పూర్వ విద్యార్థులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పాన్ ఐఐటీ ఆధ్వర్యంలో ఆదివారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన పాన్ ఐఐటీ హైదరాబాద్ సమ్మిట్-2026కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఇంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం మనదే అయినప్పటికీ.. దేశంలో ఇంకా 80 కోట్ల మందికి బియ్యం పంపిణీ జరుగుతున్నదని లెక్కలు చెబుతున్నాయన్నారు. దారిద్ర్య రేఖకుపైన 25 కోట్ల మంది వరకు వచ్చారని చెబుతున్నప్పటికీ సంక్షేమ పథకాలు మాత్రం ఇంకా పెరుగుతూనే ఉన్నాయని చెప్పారు. ప్రజలు వారి కాళ్ల మీద వారు నిలబడే శక్తిని అందించేలా ప్రభుత్వ పథకాలు ఉండాలి తప్ప, సాయం కోసం సర్కార్ వైపు చూసేలా ఉండకూడదని, ఆ దిశగానే కేంద్ర ప్రభుత్వ ఆలోచనలు కూడా ఉన్నాయని ఆయన వివరించారు



# ళ్లారి పాఠశాలలో తోటి విద్యార్థులపై ఇనుప రాడ్డుతో దాడి..

**కర్నూలు జిల్లా విద్యార్థి మృతి -రాత్రి పడుకున్న సమయంలో దాడి చేసిన విద్యార్థి**

**ఒకరి మృతి, ఏడుగురికి గాయాలు -పరారీలో దాడి చేసిన విద్యార్థి**



కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో ఓ పాఠశాల హాస్టల్‌లో ఓ విద్యార్థి దారుణానికి పాల్పడ్డాడు. పడుకున్న తోటి విద్యార్థులపై ఇనుప రాడ్డుతో దాడి చేయగా ఒకరు మృతి చెందారు. మరో ఏడుగురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన చిన్న వివాదం ఒక విద్యార్థి ప్రాణం తీసే వరకు వచ్చింది. దాడి చేసిన విద్యార్థి పరారీలో ఉన్నాడు.హాస్టల్‌లోని తోటి విద్యార్థులపై ఇనుప రాడ్డుతో దాడి చేశాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో మరణించిన విద్యార్థి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాకు చెందిన బాలుడిగా గుర్తించారు. విషయం తెలియగానే జిల్లా పోలీసు అధికారి డాక్టర్ డి సుమన్ పెన్నేకర్ పాఠశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు.

# శోభిత నేచురల్ బ్యూటీ సీక్రెట్




గ్లామర్ ప్రపంచంలో మెరిసిపోయే తారలు అనగానే మనకు రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్ గుర్తుకొస్తాయి. కానీ, 'లవ్ సితార' నటి శోభిత ధూళిపాళ శైలి వేరు. ఆమె తన అందాన్ని కాపాడుకోవడానికి అమ్మమ్మల కాలం నాటి చిట్కాలను నమ్ముతారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె పంచుకున్న తన 'మార్నింగ్ రిచువల్' (ఉదయపు అలవాట్లు) ఇప్పుడు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. **నెయ్యి, కొబ్బరినూనె.. ఇదే నా మ్యాజిక్!** శోభిత తన రోజు వారీ సౌందర్య రక్షణలో ప్రకృతి సిద్ధమైన పదార్థాలకే పెద్దపీట వేస్తారు. **లిప్‌కేర్:** పెదవుల తేమ కోసం ఆమె రోజూ ఉదయాన్నే నెయ్యి రాసుకుంటారు. ఇది పెదవులను మృదువుగా ఉంచుతుందని ఆమె నమ్మకం. **జుట్టు కోసం:** జుట్టు చిక్కు పడకుండా ఉండేందుకు ఆమె ఒక చిన్న ట్రిక్ పాటిస్తారు. కొబ్బరినూనెను కొద్దిగా నీటితో కలిపి స్ప్రేలాగా ఉపయోగిస్తారు. ఇది జుట్టుకు మంచి షైనింగ్ ఇస్తుంది. **చర్మం కోసం:** స్కిన్ రాషెస్, డ్రైనెస్ వంటి ఏ సమస్యకైనా ఆమె కొబ్బరి నూనెనే బెస్ట్ రెమెడీగా భావిస్తారు. **నిపుణులు ఏమంటున్నారు?** శోభిత పాటించే ఈ పద్ధతులపై చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ శ్వేతా నఖ్వా మాట్లాడుతూ.. నెయ్యిలో ఉండే ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-ఎ చర్మాన్ని రిపేర్ చేయడానికి తోడ్పతాయని చెప్పారు. అలాగే కొబ్బరినూనె ఇతర నూనెల కంటే జుట్టు లోపలి వరకు చొచ్చుకుపోయే గుణాన్ని కలిగి ఉంటుంది. ఇది జుట్టు చిట్లిపోకుండా చూస్తుందని డాక్టర్ శ్వేత చెప్పారు. "ఇది ప్రొటీన్ నష్టాన్ని తగ్గిస్తుంది. పొడిబారకుండా సాయపడుతుంది. ప్రీవాష్ ట్రీట్‌మెంట్‌లా బాగా పనిచేస్తుంది" అని వివరించారు. అయితే, జుట్టు రాలడం అనేది హార్మోన్ల సమస్యల వల్ల వస్తే మాత్రం కేవలం నూనెతో తగ్గదని, దానికి సరైన చికిత్స అవసరమని చెప్పారు. **మెరిసే చర్మం కోసం మరికొన్ని టిప్స్** కేవలం పైన రాసే నూనెలతోనే కాకుండా చర్మం లోపలి నుంచి ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తప్పనిసరి. **హైడ్రేషన్:** తగినంత నీరు తాగడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. అయితే కేవలం నీరు తాగడం వల్లే మొటిమలు, మచ్చలు తగ్గిపోవని గుర్తుంచుకోవాలి. **నిద్ర, ఆహారం:** కంటి నిండా నిద్ర, పోషకాహారం చర్మం మెరవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. **జాగ్రత్త:** సహజమైన పదార్థాలే కదా అని అందరూ అన్నింటినీ వాడకూడదు. కొందరికి నూనెల వల్ల అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చుండ్రు, సెన్సిటివ్ స్కిన్ ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలి.

# భయం లేకపోతే నిజాయితీగా సినిమా చేయలేం



రివార్డులతోపాటు అవార్డులు కూడా దక్కడం చెప్పలేనంత ఆనందంగా ఉంది. నా 'భగవంత్ కేసరి'కి గత ఏడాది నేషనల్ అవార్డుతోపాటు గద్దర్ అవార్డు కూడా వచ్చింది. ఇప్పుడు వెంటనే 'సంక్రాంతికి వస్తున్నాం'కి కూడా అవార్డ్ దక్కడంతో దర్శకుడిగా నా బాధ్యత మరింత పెరిగినట్టైంది. 'సంక్రాంతికి వస్తున్నాం' నా కెరీర్‌లోనే ప్రత్యేకమైన సినిమా. వినోదాత్మక చిత్రమే అయినా.. కాస్తంత డిఫరెంట్‌గా ట్రై చేశాను. 'భగవంత్ కేసరి' లాంటి సీరియస్ డ్రామా తర్వాత చేసిన ఈ కామెడీ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల్ని క్రియేట్ చేసింది. ప్రతి విజయం ఎనర్జీని పెంచుతుంది. అదే నన్ను ముందుకు తీసుకెళ్తుంది. అలాగే భయం కూడా ఉంటుంది. అది లేకపోతే నిజాయితీగా సినిమా చేయలేం. వెంకటేశ్‌తో నేను చేసిన సినిమాలన్నీ విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు ఆయనతో మరో సినిమా చేస్తున్నా. ఇది కొంచెం కాంప్లికేటెడ్ స్క్రిప్ట్. అందుకే సమయం కూడా కాస్త ఎక్కువే తీసుకుంటున్నా. ఇప్పటివరకూ వచ్చిన నా సినిమాలన్నింటికంటే ఈ సినిమా డిఫరెంట్‌గా ఉంటుంది. 'పటాస్' తర్వాత కల్యాణ్‌రామ్‌తో చేస్తున్నా. ఇది చాలా ఇంట్రస్టింగ్ కొలాబరేషన్. జూన్ నుంచి షూటింగ్ మొదలుపెట్టి, నవంబర్‌లో పూర్తి చేసి, సంక్రాంతికి రిలీజ్ చేస్తాం.

# సల్మాన్‌ఖాన్‌కి జోడీగా?



దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'NBK 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల కానుంది.



# అరుదైన రికార్డులతో ఆగమనం

అగ్రనటుడు మహేశ్‌బాబు, అగ్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'వారణాసి' సినిమాపై ఉన్నంత క్రేజ్ మరే సినిమాపై లేదన్నది నిజం. కేవలం టైటిల్ గ్లింప్స్‌తోనే కథ, దాని స్థాయిని ప్రేక్షకులకి పరిచయం చేసి, సినిమాపై అంచనాలను ఆకాశంలో కూర్చోబెట్టారు రాజమౌళి. ఈ ఫాంటసీ, మైథలాజికల్ మూవీలోని ఓ ఎపిసోడ్‌లో మహేష్ శ్రీరాముడిగా కనిపించనున్న విషయం తెలిసిందే. 120 పైచిలుకు దేశాల్లో వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమాను విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో అత్యధిక దేశాల్లో విడుదలైన భారతీయ సినిమాగా 'వారణాసి' రికార్డ్ సృష్టించనున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొనే ఓ ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ భారతీయ భాషలకు సంబంధించి ఓవర్సీస్ హక్కులకు గాను రూ.160 కోట్లు ఆఫర్ చేసినట్టు సినీవర్గాల్లో టాక్ వినిపిస్తున్నది. అయితే.. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సివుంది. ఒకవేళ ఇదే నిజమైతే.. ఓవర్సీస్ రైట్స్‌లోనూ ఇన్ని కోట్లతో అమ్ముడుబోయిన తొలి ఇండియన్ సినిమాగా 'వారణాసి' నిలుస్తుంది. విడుదలకు ముందే రేర్ రికార్డులను సృష్టిస్తున్న ఈ సినిమా, ఇక విడుదలయ్యాక, ఎన్ని రికార్డులను బద్దలు చేస్తుందో చూడాలి.

## దర్శకుల సంఘం అధ్యక్షుడిగా వీఎన్ ఆదిత్య



తెలుగు సినీదర్శకుల సంఘం ఎన్నికలు ఆదివారం హైదరాబాద్‌లో జరిగాయి. వీఎన్ ఆదిత్య, సాయిరాజేష్ ప్యానల్, వీరశంకర్ ప్యానల్, మద్దినేని రమేష్, కస్తూరి శ్రీనివాస్ ప్యానల్ ఈ ఎన్నికల్లో తలపడగా.. వీఎన్ ఆదిత్య ప్యానల్ ఘన విజయాన్ని సాధించింది. నూతన అధ్యక్షుడిగా వీఎన్ ఆదిత్య ఎంపికయ్యారు. వి.సముద్ర, జర్నలిస్ట్ ప్రభు, ఎస్వీ భాస్కర్‌రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎంపిక కాగా, ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల రామారావు, కోశాధికారిగా దర్శకుడు సాయిరాజేష్ ఎన్నికయ్యారు. ఫలితాల అనంతరం నూతన అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ 'దర్శకుల సంఘం అధ్యక్షునిగా నన్ను ఎంచుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు. మా ప్యానల్‌లో 18మంది పోటీ చేస్తే, 16మంది గెలవడం ఆనందంగా ఉంది. చేసిన వాగ్దానాలన్నింటినీ అమలు చేస్తాం. అసోసియేషన్ సభ్యుల ఆరోగ్య భద్రతే ఈ నూతన కమిటీ ప్రధాన కర్తవ్యం' అని చెప్పారు. ఎన్నికైన అభ్యర్థులను పలువురు సినీ ప్రముఖులు అభినందించారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతుంది.

# తను నమ్మేది తుపాకీని కాదు.. చట్టాన్ని..

సంయుక్త మీనన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న హీరోయిన్ ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామా 'ది బ్లాక్ గోల్డ్'. యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ అధినేత రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశలో ఉంది. చివరి షెడ్యూల్‌ని త్వరలో ప్రారంభించనున్నారు. ఈ సమ్మర్‌లోనే సినిమా విడుదల కానుంది. ఆదివారం మహిళాదినోత్సవం సందర్భంగా ఈ సినిమా నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ప్రమాదకరమైన ఓ మైనింగ్ ప్రాంతం మధ్యలో ముఖంపై దుమ్ము, శరీరంపై గాయాలతో రైఫిల్‌ని పట్టుకొని ఉన్న సంయుక్తని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. కథలోని కఠిన పరిస్థితులను ప్రతిబింబించేలా ఈ పోస్టర్‌ని మేకర్స్ డిజైన్ చేశారు.



She believes in the law, not the Gun! అనే ఆసక్తికరమైన ట్యాగ్ కథపై క్యూరియాసిటీని పెంచుతున్నది. ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో మురళీశర్మ, రావురమేశ్, నాజర్, మనీష్ వాధ్వా, రాంకీ, రవీంద్ర విజయ్, అడుకాలం నరేన్, బీవీఎస్ రవి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కథ, మాటలు: యోగేష్ కేఎంసీ, ప్రసాద్‌నాయుడు, కెమెరా: ఎ.వసంత్, సంగీతం: సామ్ సిఎస్

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613